ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 25-10-1964

త్రిశంకు స్వర్గం

హెడ్ మాస్టర్ గారు తమ ఆఫీసు నుంచి బయలుదేరి క్లాసులవెపు తరచర నడచి పోతున్నారు. అప్పటి వరకు కుర్చీలో కునికిపాట్లు పడుతున్న అయ్యవంతులు ఉలిక్కి పడి లేచి "కాంపోజిషన్లు రాయండి రావెంకటరావు! అంటే కబుర్లు చెప్పుకుంటున్నారా? అంటూ పురమాయిస్తోనే విద్యార్థుల పిలుపుల మీద తలో చరుపూ వడ్డించుకుంటూ పోతున్నాడు. మరో క్లాసులో కులాసాగా కూనిరాగాలుతీస్తున్న కమలమ్మ పంతులమ్మ కరంటు కరెంటుకట్ అయిన రేడియోవలె టక్కున ఆగిపోయింది. చూచిరాతలు రాయండ్రా అంటే చుట్టాల కబుర్లు చెప్పుకుంటున్నారా?" అంటూ అందిన పిల్లలందరి చెవులమీద మొట్టడం పోతోంది. అప్పటివరకు క్లాసుల్ని వదలిపెట్టి వరాండాలో మవుకుర్చీలవలె మంతనాలాడుతూన్న పురో యిద్దరు మాస్టర్లు హెడ్ మాస్టరు గారిని చూచి చప్రున తమ క్లాసుల్లోకి చేరుకున్నారు. అంతవరకూ కవితనల్లుతూన్న కామయ్య పంతులు చటుక్కున కుర్చీలోంచి లేచి "ఆంధ్ర మహాభారతాన్ని రచించిందెవరో చెప్పండ్రా" అంటూ మహా ఘనాపాటి ప్రశ్న వేశాడు. డిక్టేట్ నవలలు చదువుకుంటూన్న పెద్దతరగతి విద్యార్థులకు వెనుక బెంచీలో కూర్చొన్న ఓ విద్యార్థి అయ్యారంగా లేస్తూ, అమహాగ్రంథాన్ని రచించిన కవివర్యులు వేమన్నగారండి" అని అవుపిస్తూ అన్నాడు. వేమన్న గారేమంటూవేంకా వెర్రివెధవా! మహాభారతంరాసింది పోతన్నగారై తేనూ!" అన పొండిశ్యాన్ని పొగరుబోతు తనంలో జోడిస్తూ బావురు కప్పలా బెంచీమీద కూర్చొనే అరిచాడు మరొక విద్యార్థి. కళ్ళజోడు తుడుచుకుంటూన్న కనకయ్య పండితులుగారు, "నా ఖర్మ నన్ను కవి అన్నాక శాస్త్రాలెన్నిరాశారాలని అడిగాడు" అభిమానం "చిత్రంలోని పాటల్ని కంఠస్థం చేసుకుంటూన్న ఓ కుర్రవాడిని

కథానిక

వేసిన ప్రశ్నకు "అలాంటప్పుడు క్రికెట్ ఆటలో ఇండియా ఆస్ట్రేలియాను యీజీగా ఓడించి వుండేదండీ! అని రెస్టారంటు రేడియోలో జాజాగా కామెంట్రీ వినివచ్చిన ఓ విద్యార్థి అన్నాడు చురకలు కొట్టుకుంటూ! "మూడెలు రెలవు పెట్టి పోతే పరిస్థితి యింత వరకూ ముంచుకొచ్చిందన్న మాట!" తమలోతామే గొణుక్కున్నారు హెడ్ మాస్టరుగారు గొణుక్కుంటూనే ఆయన మరికొంచెం ముందుకు సాగారు మందార మొక్కలకు ఎదురుగా వున్న కాసుగదిలో నుంచి ఓ మధుర కంఠం వినిపిస్తోంది హెడ్ మాస్టరుగారు గబగబ అవైపు నడచిపోయారు.

ఆంగ్లోపాధ్యాయిని లలితమ్మ టీటికి వద్ద నిలబడ్డ హెడ్ మాస్టరుగారిని గమనించనే లేదు మాతృవాత్సల్యాన్ని వర్షిస్తూ ప్రాయబడు ఒక యింగ్లీషు కవితను తన అమృతంలా తన ఆధరాల నుండి ప్రవహిస్తూన్న తైలిలో మునుగుగా పాడుతూన్నారు. [illegible] గ్లీషు పండితులంతా తన్మయులై వింటున్నారు. పొందరుమాత్రవిహీనులు ఆ కవితలోని

తోనే అమె భర్త పాడాత్తుగా పరమపదించాడు. తంతువులపై నవ్వుతూన్న ఆ వేదికుడు వివరించి కొని తంతువులన్నిటిని ఒక్కసారిగా తెంచి యి అనంతవిశ్వంలో [illegible] పోయాడు ఆ అభాగ్యురాలికి దిక్కెవ్వరు? [illegible] ధ బిడ్డల ఆక్రందనాల్ని ఆలించి దుకునే ఆ మహాత్యాగు లెవ్వరు? ఎవ్వరూ లేరనే ఆనాటి ప్రబుద్ధులిచ్చిన సమాధానం! ముగ్గురు బిడ్డలతో ఆతల్లి మలమల మాడి పోతోంటే నలరాయి పలే నిలబడి చూసింది ఆనాటి సంఘం! వ్యక్తులపై వేయబడ్డ నిందల్ని నిజాలుగా నమ్మి వెయ్యి నాలుకలతో వ్యంగపు ఎత్తి పొడవుల వర్షాన్ని కురిపించే యీ సంఘానికి విధించే వితంతువుగా మార్చబడ్డ ఆ వనితను, ఆమె సంతతిని కాపాడే కర్తవ్యం లేదనే క్రియాత్మకమైన సమాధాన మిచ్చింది ఆనాటి శౌర్యంతో కరదుకట్టుకొని పోయిన గుండెలుగల స [illegible] ఇం!

ఆమె భర్త గనక తన జీవితాన్ని రెండువేల రూపాయలకు భీమా చేసి యుండకపోతే ఆమె. ఆమె ముగ్గురు బిడ్డలు ఆకలి దేవతకు ఆహారమై యుండేవారే! కాని, భర్త మరణానంతరం కొద్ది నెలల తరువాత లైఫ్ యిన్సూరెన్సు కార్పొరేషనువారు అందజేసిన రెండువేల రూపాయలు ఆ కాలగు ప్రాణాల్ని కాపాడగలిగాయి ఈ ఆర్థిక బలంతో ఆ అబల ప్రయోజకురాలుగా చదివి మెట్రిక్ లేషను పరీక్షలో కూర్చొంది దాదాపు రెండు సంవత్సరాలు నిద్రమత్తులో యున్న మాధుర్యంగాని, ఆపోరంలో యున్న రుచిగాని ఆమె అనుభవించి ఎరుగదు ప్రకృతిని ఎదిరించి ఆమె పరిశ్రమ చేసింది. కృషి ఫలమని మహాకృషి ఫలించినట్లుగా ఆమె నిరంతర పరిశ్రమకూడ చక్కగా ఫలించింది ఆమె ప్రథమ తరగతిలో ప్రథమురాలుగా ఉత్తీర్ణురాలైంది విశ్వ విద్యా

(మిగతా [illegible] పేజీలో)

"అధ్యక్షోపన్యాసం"

[illegible] ఊరిలో అడివో వాకు [illegible]

ఆరోజు వాకు మదినం ఆకృష్టి జీవత బాముండర ఘల్లుఘల్లున వాట్యం మాడిన దివసం ఆరోజున ఆరేమిటో ప వాంనూ గాదు వాగముల లేనిరోజున వర్ణముంటుందో వుండదో వీ [illegible] కర్తా ప్రాసిన వెనం తెలియదు మొత్తానికి క్రీ. శ. మని ఇరవదు శతబ్దపని [illegible] తము బాగా గుర్తుంది సమయ మర్యాదతో లేక మిటమధ్యా [illegible] అదీ జ్ఞాకంలేదు ఉదయమూ కాదు. సాయంత్రం [illegible] గాదు అటువంటి అమృత ఘడియల్లో వేవేదో [illegible] కూర్చువ్వాను ఎవరో మరి! పోలీసో లేక పోస్టు జవానో ఒక కవరు నాకం దించి వెళ్ళాడు [illegible] కెరెని నోట కట్టకంటే చిలువైన ఒక కార్డు వున్నది. [illegible] జీవితాలు మన్నాయి వాలో సంతోషం ఒక్కసారి పురకలు లెటింది ఆనంద [illegible] భాష్పాలు కూడా రాలి [illegible] రక్తముప్పొంగింది చిరుదెమటకూడా పట్టినట్టు జ్ఞాపకం ఏమదృష్టం! తెలగా కొంగరెక్కలాగా వున్న కార్డు స్వర్గాతరముగ్రితం మొదట నేను నమ్మలేదు. "కలా" అనుకున్నాను కలకారదన్నా మీరెట్టా నమ్మగలరు ఏదేమైనా ఈ వృత్తాంతం నమ్మాలి మీరూ నమ్మి తీరాలి చేవ్వుతున్నప్పుడు చేవధ్యతుపినయా [illegible] ను, ఒక దేశానికి కాకపోవచ్చు ఒక పార్టీకి కాకపోవచ్చు ఒక వక్తకు తేమాత్రం! ఈ రోజుల్లో నాబోటివాని అధ్యక్ష పదవి లభించటం మామూలు మాటకాదు అది మామూలుసరా కాదు అయిప్పుడు గుర్తుకు వస్తోంది. నన్నో [illegible] పెద్దమనిషి అడిగాడ్ వ్యక్తపదవినలకరించ వలసినదని ఈ వక్తకే కాదో లు! మొదట "నాకంతటి యోగ్యతలేదండి" అన్నాను మనసులో బాధిపడుతు నే అవకాశమొక్కసారే వస్తుంది బుద్ధి మంతుడై నవాడుపరోపకారించు కోవాలి మరి ఆ పెద్దమనిషి తన దగ్గర్నుంచి చూచుటతో బాగా మె తవడి [illegible] కున్నాను కార్డు చదివాను "అధ్యక్ష పన సంపలి ప్రారంభోత్సవ ఫలానా వారి అధ్యక్షతన అరుగుతుందనివున్నది మొదట నేను [illegible] మక్కడ్డాను ఈ పాడి పాడి అక్షరాలకు విడి విడి అర్థాలు కాని ఒకే సామూహికార్థములానివుండి వుండవచ్చు నాకు తలగొట్టుకున్నా తెలియలేదు మళ్ళీ ఆ సూనం ఇది దేవ మంత్రాలా బీజాక్షరాలా! ఇది కొంపదీసి విశాల సంబంధముకాదు గదా? అభాసా పవనం సలి చదవ గానే నాకు లోపలనుంచి దడ పుట్టుకు వచ్చింది శాస్త్రపరిజ్ఞానాయి అయినా గుండె రాయి చేసికొని మళ్ళీ ఆలోచించాను చిన్నప్పుడు లాంటి మురళీవాలి

ముళ్ళపూడి సచ్చిదానందమూర్తి

అనిచదువుకున్నది జ్ఞాపకమున్నది ఆమర జీవితం తిరగవేశాను పవనంసలి అనేది ఎక్కడా కనపడలేదు. మళ్ళీ శ్రద్ధగా పరిశీలించాను. ఇక్కడ 'లి'కు దీర్ఘంలేదు సంగతి తెలియకుండా సభలో అధ్యక్షోపన్యాసం మెటాయిచ్చేది! అనాయాసంగా దొరికిన అధ్యక్షపదవి అమాంతం జారిపోతున్నట్టనిపించింది చెప్పాడూ! సత్యహరిశ్చంద్రుడు పుటిన భూమిలో పుట్టిన వాడనేమో చేపట్ట డలేను మరి. 'వారి జాతులందు' మొదలైన మివవోయింపుల్లో ఏవంద 'సందిగ్ధావస్థ పల్లోమా' అని కూడా పోతన వ్రాసుకపోయాడు చేసప్పుడు నీళ్ళు జారిపోయిన పోయిడు చేసప్పుడు నీళ్ళు జారిపోయిన

మాట నిజం కాలేనివి కబురు చేద్దామను కుంటాను మనసొప్పందే. దీనికుంటు [illegible] గా! ఆసభా ప్రారంభకులొక మాజీ మంత్రిగారు పస్తుతగాయిన లెగుగా వాడవారి ఛాపలో ఎంగయిల్ [illegible] డి డియల్ యం [illegible] ఎ డిఫిషెంట్ అండ్ డిపాజిట్ [illegible] కొంది ఉపన్యాసకులుగా హే హేమీలు న్నారు ఇంతమంది గొప్పవాళ్ళను పరిచయంచేసే అలంగారంలాంటి అవకాశాన్ని వదులుకో బుద్ధి పుట్టింది కాదు సమయానుకూలంగా [illegible] టా దవచ్చు లెమ్మనుకున్నాను సభా విషయము సాహిత్యమా? మనకు కొట్టిన పిండి సంగీతమా! సలేరు పై బంగి పోవలిసిమా! వీళ్ళ వాళ్ళకు తోపు రావలసిందే కాని మనకి లువులేదు సరే. కాస్తముంటూ బయలుదేరానో లేక మొత్తం సత్యులే అక్కడికి వచ్చారో గుర్తులేదు మళ్ళీ సందేహం 'పవన సలి' అంటే ఏమిటో తెలియదు సరే మరి 'అభాసా' అంటే చివరికి అభాసపుటుందా యేమిటి కర్మ! సభా ప్రారంభమయినది ప్రార్థనకు జనయము లడనుకున్నారు. ఒక [illegible] భావుడెవరో స్వాగతవచనాలు పలుకుతున్నాడు [illegible] తిరిగి మాటాడుతున్నాడే [illegible] మొగాని కడుపు పెట్టి [illegible] న్న తేలు దమాలొకటి పగుతడసింది అనడే చెప్పాడు

"ఈ అఖిల భారత సాధుజన పరస్పర సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్---" అన్నా! ఏమి పదాలు కూర్పు! మాట్లాడటంలో యెంతటి నేర్పు! అద్భుతం. తేలుదుమాలు మొగాని కడుపు దీని చూతును గదా? [illegible] జనం' ఇను వేసే కాదుకాని ఒక మాదిరి పెద్ద రాళ్ళువేసి క్రింద పడట్లు [illegible] టకు వచ్చకులు. చిల్లరసరకు [illegible] నాయకులు వినాయకులు [illegible] ఇంజక్షన్లు ఉపాధ్యాయులు [illegible] విద్యార్థి [illegible] రారికాల స్త్రీలు పురుషులు గుమికు డవారు. ఈగలవలె రొదచేస్తున్నారు అఖిలభారత స్థాయిలో ఈనాడు సాధుజనులలో కావలసిన పరస్పర సహకారి భావాభివృద్ధికాను గూర్చి ఉపన్యాసాలుపాగిపోతున్నాయి ఈ కూడిన వారందరూ సాధు జనులన్న మాట పాడుజనులచేత. సాధు జనులకొరకు ఏర్పడబడుతున్న ఈసభ సాధుజనసభ. ఎంత చక్కని పన్నివేశము! పస్పర సహకార భావనే కనక మన ప్రజల్లో కలిగితే అంతకంటె కావలసినదేమున్నది. అశోకుని ధర్మయుగం గుప్తుల జుల స్వర్ణయుగం భావనమలో లీలగా కదలినాయి. "అర్జునుని తొలి పలుకులు, తుది పలుకులలో నే కలిపి చెపుతానన్నాను మాజీ మంత్రిగారి ఉపన్యాసము మామూలుగా చప్పగా నే యున్నది కాని కొన్ని విశేషాంశాలు లేకపోలేదు. ఏదో కాను మంత్రియైన తర్వాత లక్షలు సంపాదించాలని కొందరనుకుంటున్నారనీ అటువంటి యీర్ష్య పనికిరాదని, కారు ఖచ్చితంగా చెప్పారు. అందుకే పరస్పర సహకారమవరమని ఆయన అన్నారు ఎవరిమట్టుకు వారుతీసైన తపంపాదించు కోవాలి కష్టి కొంది సంపాదించు కొనండి అటువంటి ప్రయత్నాలకెదైనా అడ్డురావడం కాకుండా యిస్తుంటేదు," ఇదిమాజీ మంత్రివర్యుల

(మిగతా 4వ పేజీలో)

ఏన్విల్

ఓ క్రొత్త క్రిమిసంహారక అయింట్‌మెంట్ చర్మవ్యాధులకు అమోఘమైంది

చిన్న చిన్న చర్మదోషాలను నిర్లక్ష్యం చేయడం హానికరం. ఓ చిన్న రక్కో చిక్కులు లేవచ్చును. ఏన్విల్ పుండ్లకు ఉపశమనమిచ్చి, మొటిమలను, కురుపులను, కోతలను, కాలిన పుండ్లను అమోఘంగా మాన్పును. చికిత్సకు లొంగని తామర, ఎగ్జిమా (ఏనుగు గజ్జి) వంటి మొండి చర్మవ్యాధులు కూడా ఏన్విల్‌కు జవాబు చెప్పవలసిందే.

ఏన్విల్ ఉపశమనకారి, మంచి సువాసన ఉంది బట్టలకు (గుడ్డలకు) మరకలవవు.

చర్మదోషమని తెలియగానే ఏన్విల్‌ను వాడండి
ఓ డబ్బీ ఏన్విల్‌ను అందుబాటులో ఉంచుకోండి

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్
(ఇంగ్లండులో స్థాపితం)

అమెరికన్ ప్రభుత్వ స్వరూప స్వభావాలు

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 50 రాష్ట్రాలూ కొలంబియా జిల్లా చేరివున్న ఫెడరల్ యూనియన్. ప్రభుత్వ కార్యనిర్వహణం ఉండేది కొలంబియా జిల్లా పరిపాలనకు మూలాధారం రాజ్యాంగ చట్టం దేశప్రభుత్వ నిర్మాణపు తీరును, యూహాన్ని, దానిపాత్రలూ అధికారాలను రాజ్యాంగం నిర్వచిస్తున్నది మిగతా పార్టీలూ, పనులూ అన్ని రాష్ట్రాలకు సంబంధించినవి.

ప్రతి రాష్ట్రం మళ్ళీ కౌంటీలు, టౌన్‌షిప్పులూ నగరాలు గ్రామాలు అనే విభాగాలుగా ఉంటుంది ఈ విభాగాల వ్యవస్థలన్నీ ప్రభుత్వాలపాత్రులు అయా రాష్ట్రాల రాజ్యాంగాలలోనూ చట్టాలలోనూ పొందుపరచి ఉన్నవి

అమెరికాలో అన్ని ప్రభుత్వాలు ప్రజల ఇష్టాపాలనం ఏర్పడి, వారి అంగీకారంతో పరిపాలన జరుపవలసిందే, ప్రజలకు సంపూర్ణ రాజకీయ హక్కులున్నవి. ఫెడరల్ కాంగ్రెసు, ప్రెసిడెంటు రాష్ట్ర శాసనసభలు గవర్నర్లు, కౌంటీ నగరపాలకసంఘాలూ అంతా ప్రజల వోటుతో ఎన్నిక కావలసిందే మిగతా ప్రభుత్వాధికారుల న్యాయ మూర్తుల విషయంలో ప్రజలున్నకొనటమో, లేదా ఎన్నికైన అధికారులు వారిని నియమించటమో జరుగుతుంది.

ప్రజా ప్రాతినిధ్యం ఉండే స్వయం పరిపాలనకు రహస్య వోటింగు అధికారం పునాదివంటిది ప్రజలు వోటు ద్వారా అధికారులను ఎన్నుకోవచ్చును. యిష్టంలేని వారిని తొలగించి వారి స్థానే కొత్తవారినిన్నుకోవచ్చును ఏ పదవికి ఎన్నికైన వారికైనా తమకు విశ్వాసం పోయినప్పుడు ప్రజలు రిఖాల్ పద్ధతి ద్వారానో, ఇంపీచ్‌మెంట్ ద్వారానో అట్టవారిని తొలగించేహక్కు ప్రజలకు ఉన్నది

మొదటి 13 రాష్ట్రాలు 1790లో ఆమోదించిన రాజ్యాంగం వ్యక్తి స్వాతంత్ర్యాలకు. ప్రాథమికహక్కులకు హామీ ఇస్తున్నది. ఈ స్వాతంత్ర్యాలను పెంచుకొనే బిల్లునొకదానిని 1791లో రాజ్యాంగ చట్టానికి చేర్చారు వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం, ఆరాధనా స్వాతంత్ర్యం, శాంతియుత సమావేశ స్వాతంత్ర్యం, తన ఇంటిలో తాను అశాంతి పోదాలు స్వాధీనపరచుకోవటం వంటి భయంలేకుండా నివసించటానికి స్వాతంత్ర్యం, నేరారోపణకు గురైనవారికి జాగులేకుండా న్యాయ విచారణ హక్కు ఈ బిల్లులో పొందుపరచి ఉన్నవి.

రాజ్యాంగం ప్రకారం ఫెడరల్ పరిపాలన మూడు శాఖలద్వారా జరగాలి కార్యనిర్వహణశాఖ, దీనికి ప్రెసిడెంట్ అధిపతిగా ఉంటాడు. రెండవది శాసన నిర్మాణ (చట్టనిర్మాణ) శాఖ. దీనిలో కాంగ్రెసు ఉభయసభలు (సెనేటు, ప్రజాప్రతినిధుల సభ) పరిపాలన [illegible] సుప్రీంకోర్టు ప్రధానమైనది ఈ ప్రతిశాఖలూ అధికారాలను రాజ్యాంగచట్టం నిర్వచిస్తున్నది. ఏ ఒక శాఖగాని తన అధికారాలను ఉల్లంఘించినప్పుడు మరొక శాఖ దానికి "విరుగుడుగా పనిచేసే విధంగా" ఈ అధికారాల పంపిణీ జరిగింది

ఉదాహరణకు దేశపు సాధారణ రక్షణకు, సంక్షేమానికి వలసిన శాసనాలన్నిటిని కాంగ్రెసు చేయాలని రాజ్యాంగ చట్టం విధిస్తున్నది అట్లా చేసే అధికారాన్ని కాంగ్రెసుకు రాజ్యాంగం ఇస్తున్నది దేశం అభివృద్ధి అయినకొలదీ చట్టాలు కూడా విస్తరిల్లుతున్నవి. సాంఘిక సంక్షేమం, ప్రభుత్వ నిర్మాణాలు ఆర్థిక అదుపులు, కార్మిక సంబంధాలు రక్షణవంటివికూడా ఈ చట్టాలలో చేరినవి. ఫెడరల్ అధికారం మితిమీరి విస్తరిల్లకుండా సుప్రీంకోర్టు నిత్యం కనిపెట్టి చూస్తుంటుంది. కాంగ్రెస్ నిర్మించి ప్రెసిడెంట్ ఆమోదముద్ర పడిన చట్టం ఏదైనా రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నట్లు క్రిందికోర్టులలో ఎక్కువభాగం అభిప్రాయపడినప్పుడు అటువంటి చట్టాన్ని రద్దుచేసే అధికారం న్యాయపరిపాలనశాఖకు (జ్యూడిషియరీ) అనగా సుప్రీంకోర్టుకి ఉన్నది. ఇటువంటి మరొక భద్రత. ప్రెసిడెంట్ దేశ సర్వసైన్యాధ్యక్షుడి అయినప్పటికీ యుద్ధంప్రకటించే హక్కు కాంగ్రెసుకు మాత్రమే ఉన్నది.

భవిష్యత్తులో మార్పులు, పరిణామాలు రావచ్చునని రాజ్యాంగ నిర్మాతలు ఊహించారు అందుకే రాజ్యాంగం సవరణకు అవకాశం ఉంచారు. వాటి నుంచి నేటివరకు అమెరికా రాజ్యాంగానికి 22సార్లు సవరణలు చేర్పటం జరిగింది వీటివల్ల రాజ్యాంగం పరిణతమైంది ఒకటిన్నర శతాబ్దాలకు ముందు 18రాష్ట్రాలతోనమని ఏర్పాటు చేసిన ప్రభుత్వపద్ధతి ఈనాడు 50రాష్ట్రాల దేశానికి పరిణమించింది. వాటికి నేటికీ దేశం జనాభా విషయంలో సైతం ఎంతో అభివృద్ధి జరిగింది.

ఫెడరల్ ప్రభుత్వంవలెనే రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ప్రతిదానికీ కార్యనిర్వాహక, శాసన నిర్మాణ, న్యాయపాలన శాఖలు ఉన్నవి. రాష్ట్ర పరిపాలనకు గవర్నరు అధిపతి కౌంటీ, టౌన్‌షిప్పు, నగర పాలనలలో కూడా ఈ మూడు శాఖలు ఉన్నవి ఫెడరల్ రాజ్యాంగం వలెనే రాష్ట్రరాజ్యాంగాలు కూడా సూచిస్తున్న పరిస్థితులకు తగిలిపోయేలాగా సవరించటం జరుగుతున్నది నగర పాలనకు, గ్రామీణ ప్రాంతాల పాలనకు వాటివాటి అవసరాలకు తగిన సానిపరిపాలనా పద్ధతులను వోటుద్వారా ప్రజలు ఎన్నుకొంటారు

ఈ ప్రభుత్వ పద్ధతి అంతా కూడా అమెరికన్ సాంప్రదాయక రాజకీయ సూత్రాలమీద ఆధారపడిఉన్నది. పరిపాలనాధికారాన్ని కార్యనిర్వహణ చట్టనిర్మాణ, న్యాయపరిపాలన శాఖల మధ్య పంచి ఇవ్వటంవల్ల ఏ ఒక్కవ్యక్తిగానీ లేదా కొద్దిమంది వ్యక్తులు పాలించగానీ మొత్తం అధికారాన్ని తమచేతిలోకి తీసుకొనే అవకాశం లేకుండా నిరోధపరచటం జరిగింది ప్రభుత్వ వ్యవస్థ సాధ్యమైనంతవరకు వికేంద్రీకృతమైంది స్థానిక ప్రభుత్వాలు స్థానిక సమస్యలు చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహిస్తుంటవి జాతీయ ఫెడరల్ ప్రభుత్వం దేశం మొత్తానికి సంబంధించిన వ్యవహారాలను నిర్వహిస్తుంటుంది.

పోలీసు రక్షణ: అమెరికాలో రాష్ట్ర పోలీసుబలం చాల తక్కువగాఉంటుంది స్థానిక సంస్థల ఆజమాయిషీక్రింద ఉండే పోలీసు బలాలే నగరాలలో, పట్టణాలలో శాంతి భద్రతల రక్షణ విధిని నిర్వహిస్తుంటవి. దేశవ్యాప్తంగా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ శాఖాలు ఏకాంట్లు దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన నేరస్థుల్ని, దొంగతనపు సొమ్ము రాష్ట్రాల్ని పట్టుకొంటుంటవి.

ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థ

ప్రభుత్వ వ్యవస్థలో కార్యనిర్వహణ శాఖకు ప్రెసిడెంటు అధిపతి ప్రెసిడెంటును దేశ ప్రజలంతా కలిసి ఎన్నుకొంటారు. పదవీకాలం నాలుగు సంవత్సరాలు. ఒకసారి ప్రెసిడెంటుగా చేసినవ్యక్తి మళ్ళీ ఇంకొకసారి ఎన్నికకు పోటీచేయవచ్చును. ప్రెసిడెంటుపదవికి ఎన్నికయ్యే వ్యక్తి అమెరికాలో జన్మించిన దేశపౌరుడై ఉండాలి. కనీసం 35 సంవత్సరాలు వయస్సుఉండాలి. ప్రెసిడెంటుకు జీతం సంవత్సరానికి 1,00,000 డాలర్లు ఇదిగాక ఖర్చులకు మరొక 50,000 డాలర్లు. ప్రయాణ ఖర్చులకు వేరొక 40,000డాలర్లు వస్తుంది మొదటి రెండు మొత్తాలమీద ఫెడరల్ రాబడి పన్ను ఉంటుంది.

రాజ్యాంగంనిర్దేశించినట్టు, కాంగ్రెస్ చేసే శాసనాల ప్రకారం ప్రభుత్వ కార్యక్రమాలను అమలుజరపటం ప్రెసిడెంటు విధి. ప్రధాన శాఖాలలో హెచ్చు భాగం ప్రెసిడెంట్ కాంగ్రెసుకు సిఫారసు చేస్తుంటవి. ప్రభుత్వ [illegible] చేరాయించవలసిన డబ్బు మొత్తాలను కూడా ప్రెసిడెంటు కాంగ్రెసుకు సిఫార్సు చేస్తాడు. కాంగ్రెసు ఆమోదించిన శాసనాలను వీటోచేసేహక్కు ప్రెసిడెంటుకు ఉన్నది. అప్పుడు కాంగ్రెసు మళ్ళీ ఆ శాసనాన్ని మూడింట రెండు వంతుల మెజారిటీలో ఆమోదించవలసి ఉంటుంది. ఫెడరల్ జడ్జీలను, ఇతర దేశాలకు రాయబారులను, వివిధ ప్రభుత్వ శాఖలకు అధిపతులను ప్రెసిడెంటు నియమిస్తాడు.

ప్రెసిడెంటుకు ప్రభుత్వ నిర్వహణలో తోడ్పడేనిమిత్తం కాంగ్రెసు వివిధ కార్యనిర్వాహక శాఖలను ఏర్పాటు చేస్తూవచ్చింది ఈ శాఖల అధిపతులను సెక్రటరీలు మంత్రులు)అంటారు.అన్ని శాఖల సెక్రటరీలు కలిసి ఒక కౌన్సిల్ అవుతుంది. అదే ప్రెసిడెంటు మంత్రివర్గం ఈ సెక్రటరీలను సెనేట్ ఆమోదంతో ప్రెసిడెంట్ నియమిస్తాడు వీరి పదవీకాలం ప్రెసిడెంటు ఇష్టాన్నిబట్టి ఉంటుంది

ప్రెసిడెంటు,వైస్‌ప్రెసిడెంట్‌ల తరువాత కార్యనిర్వాహకశాఖలో ముఖ్యమైన అధికార సెక్రటరీ ఆఫ్ స్టేట్ (విదేశాంగ మంత్రి) విదేశాంగ విభాగానికి సంబంధించిన విషయాలలో ఈయన ప్రెసిడెంటుకు సలహాదారుగాఉంటాడు విదేశాంగశాఖ ఇతర దేశాలతో సంబంధాలు పెట్టుకొనిఉంటుంది. అంతర్జాతీయ ఒడంబడికలు చేసుకోవటంలో తోడ్పడుతుంది అమెరికా పౌరులు విదేశాలు వెళ్ళటానికి పాస్‌పోర్టులు, విదేశీయులు అమెరికా పందర్శించటానికి వీసాలు (అనుమతి పత్రాలు)ఇస్తుంది.

కోశాంగశాఖ ఫెడరల్ ప్రభుత్వ విత్త వ్యవహారాలు నిర్వహిస్తుంది నష్టాలు, వాణిజ్య సుంకాలు వసూలు చేయటం, కరెన్సీనోట్లు ముద్రించటం, నాణేములు తయారుచేయటం ఈ శాఖ విధులు. కోస్తాశాఖలా చేస్తూ, అక్రమ రవాణాజరగకుండాచూచే కోస్టుగార్డులు ఈ శాఖక్రింద పనిచేస్తారు

రక్షణశాఖను 1949లో పునర్వ్యవస్థీకరించారు. దేశరక్షణ భద్రతలు ఈ శాఖ బాధ్యత. దీని పరిపాలన, నిర్వహణ విషయాలలో రక్షణమంత్రికి సలహాలు ఇవ్వటానికి నల్గురు సెక్రటరీలు ఉంటారు. వీరిని రక్షణశాఖ డిప్యూటీ సెక్రటరీ, సెక్రటరీ ఆఫ్ ఆర్మీ, సెక్రటరీ ఆఫ్ నావీ, సెక్రటరీఆఫ్ ఎయిర్ ఫోర్సు అంటారు.

న్యాయశాఖకు అటార్నీ జనరల్ అధిపతి చట్టసంబంధమైన వ్యవహారాలలో అమెరికాకు ఈయన ప్రతినిధి ప్రెసిడెంటుగాని, ఇతర నిర్వాహక శాఖల అధిపతులు (మంత్రులు) గాని కోరినప్పుడు న్యాయశాస్త్రసంబంధమైన అభిప్రాయాలు. సలహాలు ఇస్తాడు ఫెడరల్ చట్టాలు ఉల్లంఘించిన వారి ప్రాసిక్యూషన్, విచారణ ఈయన ఆధ్వర్యాన జరగాలి. ఫెడరల్ కైళ్ళ వ్యవస్థ ఈయన అజమాయిషీ ఉంటుంది ఇమిగ్రేషన్ చట్టాలు ఈయన అమలు పరుస్తాడు

తపాలాశాఖకుపోస్టుమాస్టర్ జనరల్ పెద్ద తపాలాబట్వాడా దేశంలో పోస్టాఫీసుల నిర్మాణం దీని పనులు

అంతరంగికశాఖ (డిపార్టుమెంట్ ఆఫ్ ఇంటీరియర్) సహజ సంపదలను కాపాడుతూ వాటిని అభివృద్ధి చేస్తుంది నేషనల్ పార్కులు (జాతీయ రామాలు) తదితర ప్రభుత్వ భూములు ఈశాఖక్రింద ఉంటవి గనులలో భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకొంటుంది పేద, మధ్య తరగతి పరిశ్రమలకు వర్తించే శాసనాలను ఈశాఖ అమలు జరిపుతుంది

వ్యవసాయశాఖ ఆహారోత్పత్తి తదితర వ్యవసాయోత్పత్తులు, పైరుల యోగక్షేమాలు చూస్తుంది ఈ శాఖ చేసే అనేక పనులలో వ్యవసాయ పరుకుల ఉత్పత్తి, రవాణా వ్యవసాయ వస్తువుల ధరలు గురించి నివేదికలు జారీ చేయటం. వ్యవసాయోద్యమాలఅభివృద్ధికి తోడ్పడే విజ్ఞానశాస్త్ర పరిశోధనలు జరిపించటం ఎండుతెగుళ్లు పశువ్యాధుల నిర్మూలనకు ప్రయత్నపడటం గ్రామీణ విద్యుచ్ఛక్తి నిర్మాణాలకు పెట్టుబడి పెట్టటంవంటి ఉన్నవి.

వాణిజ్యశాఖ దేశీయ, విదేశీ వాణిజ్యాలను పెంపొందించి. అభివృద్ధి పరచటానికి కృషి చేస్తుంది గనులు, వస్తూత్పత్తులు ఎగుమతులు మత్స్య పరిశ్రమలకు దేశపు రవాణా పాశాఖ్యాలకు సంబంధించిన వ్యవహారాలు చూస్తుంది కోస్తా, జియోడెటిక్ సర్వే. జనాభా లెక్కల సేకరణ బ్యూరో, పేటెంటు ఆఫీసు జాతీయ ప్రమాణాల బ్యూరో, దేశీయ జలమార్గాల కార్పొరేషన్, వెదర్ బ్యూరో, పౌరవిమానయానశాఖ ఇవన్నీ ఈ శాఖ శాఖలూను విభాగాలు జలమార్గాల కార్పొరేషన్ దేశంలో జలమార్గాల రవాణాను అభివృద్ధిపరచటానికి, పౌర విమానయానశాఖ విమానాల ద్వారా వ్యాపారాన్ని జరిపించటానికి. విమాన ప్రయాణాలను అదుపు జేసి, రక్షణ చేకూర్చటానికి కృషి చేస్తుంటవి.

కార్మిక వ్యవహారాలశాఖ అమెరికన్ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుంది కార్మికుల జీవన పరిస్థితులను మెరుగుపరచటం, లాభదాయకమైన ఉద్యోగావకాశాలు వారికి పెంపొందింపచేయటం ఈశాఖ పని, వేతనాలు, పని గంటలు, యజమాని కార్మిక సంబంధాలు, కార్మికుల సంక్షేమాభివృద్ధి మార్గాలు గురించిన సమాచారం సేకరించి కార్మికులకు తెలుపటం ఈశాఖ పని, కార్మికులకు యజమానులకు మధ్య ఏర్పడే వివాదాల శాంతియుత పరిష్కారంలో తోడ్పడటం ప్రభుత్వానికి శాసనసభవస్తువుల తయారీకి సంబంధించిన ప్రమాణాలు నిర్ణయించటం తక్కువ వేతనాలు, ఎక్కువకాలం పని చేయించటంవంటి బాటిని నివారించే చట్టాలు అమలుపరచటం ఈ శాఖ బాధ్యత

ప్రజారోగ్యం, విద్య, సంక్షేమాల శాఖ 1953 ఏప్రిల్‌లో ఏర్పాటయింది ఆరోగ్యం, విద్య. సాంఘిక భద్రత రంగాలలో అమెరికన్ ప్రజల సంక్షేమానికి ఈశాఖ బాధ్యత వహిస్తున్నది

ఈ నిర్వాహకశాఖలు గాక ఇంకా అనేక ఏజెన్సీలు, కార్యాలయాలు ఫెడరల్ కార్యకలాపాలు నిర్వహించేవి ఉన్నవి. వీటిని సాధారణంగా "ఇండిపెండెంట్" ఏజెన్సీలు లేక కార్యాలయాలు అంటారు. ఇవి కార్యనిర్వహణ శాఖనిర్మాణం న్యాయపాలనశాఖల కంటోళ్ళకు లోబడిఉండేవే అయినా ఇవి విడిగా ఉంటవి.

వీటిలో సివిల్ సర్వీసు కమిషన్ ప్రభుత్వ ఉద్యోగాలన్నిటినీ ఒక క్రమంలో పెట్టి కంటోల్ చేస్తుంటుంది

జనరల్ ఎకౌంటింగ్ ఆఫీసుపని ఫెడరల్ ప్రభుత్వానికిగాని లేక దాని నుంచి మరెవరికిగాని రావలసిన డబ్బు విషయం పరస్కరించటం సర్దుబాటు చేయటం. ఫెడరల్ ప్రభుత్వం ద్వారా జరిగే ఖర్చులన్నిటినీ డబ్బు వసూళ్లకు కూడా పరిశీలిస్తుంది.

అంతరాష్ట్ర వాణిజ్య కమిషన్ రాష్ట్రాల మధ్య రైళ్లు పడవలు బస్సులు లారీలు పైప్‌లైన్ల ద్వారా జరిగే వాణిజ్య పద్ధతులను రేట్లను క్రమబద్ధం చేస్తుంది రైలురోడు నల్లిక్ మోటారుసాధనాలువంటి వాటి విషయంలో భద్రత పెంపొందించటానికి అవసరమైన చట్టాలు కూడా అమలు జరుపుతుంది.

ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వ్యాపారంలో అక్రమ పద్ధతులను కనిపెట్టి వాటిని నివారిస్తుంది

ఫెడరల్ కమ్యూనికేషన్ల కమిషన్ తంతి, రేడియో కమ్యూనికేషన్లను క్రమబద్ధం చేస్తుంది. రేడియో, టెలివిజన్ స్టేషనుకు లైసెన్సులు ఇస్తుంది. టెలిఫోను, టెలిగ్రాఫ్ రేట్లను నిర్ణయిస్తుంది

పరమాణుశక్తి కమిషన్ పరమాణు శక్తిని జనింపజేసే పైదం వ్యవసాయం పరిశ్రమలు విద్యుచ్ఛక్తి రంగాలలో దానిని వినియోగించే పనులు నిర్వహిస్తుంది

ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ ఏజెన్సీలిమార్డ నరంగంలో భద్రతను ముఖ్యంగా చూస్తూ. పరిశోధన, అభివృద్ధి కోసం కృషి చేస్తుంది

నేషనల్ ఏరోనాటిక్సు అండ్ స్పేస్ ఏజెన్సీ (వాహన భూతల వాతావరణంలోనూ, దాని వలువల ప్రయాణాలకు సంబంధించిన పరిశోధనలు సాగిస్తుంది

వెటరన్స్ అడ్మినిస్ట్రేషన్ (మాజీ సైనికుల సంక్షేమసంస్థ) మాజీ సైనికులకు ఆసుపత్రులు నిర్మించి, నిర్వహిస్తుంది మాజీ సైనికులకు యుద్ధంలో మరణించిన వీరుల భార్యలకు, ఇంకా వారిమీద ఆధారపడిఉన్న వారికి పెన్షన్లు విద్యా సౌకర్యాలువంటి అనేకరకాల సహాయాలు అందజేస్తుంది

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ స్టాక్ ఎక్స్ఛేంజీలను అమ్మేవారికి, కొనేవారికి ఉపయోగ దేలాగా క్రమబద్ధపరుస్తుంది

మారిటైమ్ కమిషన్ దేశంలో వాణిజ్యనౌకల నిర్మాణం, సంరక్షణకు బాధ్యత వహిస్తుంది

యునైటెడ్ స్టేట్స్ ఇన్ఫర్మేషన్ ఏజెన్సీ (అమెరికా సమాచారసంస్థ)ని 1953 జనవరి 1వతేదీని ప్రత్యేకసంస్థగా ఏర్పాటు చేశారు, అమెరికా ప్రభుత్వానికి సంబంధించి విదేశాలలో సమాచారం తెలియచేసే కార్యక్రమాన్ని ఏకీకృతం చేస్తుంది అమెరికాసుగురించి అమెరికన్ ప్రజలనుగురించి ఇతర దేశాల వారికి తెలియచెప్పటం దీని పని ఈ సంస్థ ప్రపంచం అంతటా సమాచార కార్యాలయాలు, గ్రంథాలయాలు ఏర్పాటుచేసి నిర్వహిస్తుంటుంది.

కాంగ్రెస్ ఫెడరల్ ప్రభుత్వపు శాసన నిర్మాణశాఖ. ఇది సెనేట్, ప్రజా ప్రతినిధులసభ [illegible] భాగాలు రెండు సభలలోనూ కలిసి 537 మంది సభ్యులుంటారు. ఈ సభ్యులకు సంవత్సరానికి ఒక్కొక్కరికి 22,500 డాలర్లు ఇస్తారు.

సెనేట్‌లో 100 మంది సభ్యులుంటారు. 50 రాష్ట్రాల నుంచి ఒక్కొక్కదానికి ఇద్దరు చొప్పున వీరు ఎన్నికై వస్తారు. సెనేటర్లను ప్రజలే ఎన్నుకొంటారు. పదవీకాలం రెండుసంవత్సరాలు ప్రతి రెండేళ్ళకొకసారి మూడోవంతున సభ్యులకు తిరిగి ఎన్నిక జరుగుతుంటుంది. ఈ సభకు సభ్యులయ్యేవారు ఎన్నికకు నిలిచేవాటికి వయసు 30సంవత్సరాలునిండి ఉండాలి. కనీసం 9 సంవత్సరాలైనా అప్పటికి అమెరికాలో పౌరసత్వం ఉండాలి

ప్రజాప్రతినిధుల సభలో 437 మంది సభ్యులుంటారు. వీరి పదవీకాలం రెండేళ్లు ఈసభకు ఎన్నిక అయ్యేవారు ఎన్నికవాటికి 25 సంవత్సరాలు వయసు నిండి ఉండాలి. కనీసం 7 సంవత్సరాలైనా అంతకుముందు అమెరికన్ పౌరసత్వం ఉండాలి. ఒక రాష్ట్ర జనాభాను బట్టి ప్రతినిధుల సభకు ఆరాష్ట్రం పంపవలసిన సభ్యుల సంఖ్య ఉంటుంది. ఈ ప్రకారం హెచ్చు జనాభాకల్గిన న్యూయార్కు రాష్ట్రం ఎక్కువమంది సభ్యుల్ని (48 మంది) పంపుతుంది ప్రతి రాష్ట్రాన్ని కాంగ్రెసనల్ మండలాలు (నియోజకవర్గాలు) క్రింద విభజిస్తారు ఒక్కొక్క మండలంలోని వోటర్లు ఒక్కొక్క ప్రతినిధిని ఎన్నుకొంటారు.

ఉభయసభల అధికారాలు బహుసున్నితంగా సమస్థితిలో ఉంటవి. చట్టాలు చేయటంలో రెండు సభలకు ఒకేరకమైన హక్కు ఉన్నది. ఏ సభ అయినా ముందుగా ఒక శాసనం చేసి రెండవదాని ఆమోదానికిపంపవచ్చును. అయితే ఆదాయం నిమిత్తం చేసే చట్టాలుమాత్రం మొదట ప్రతినిధుల సభ ఆమోదించాలి

ప్రెసిడెంట్ చేసే నియమాలను ఆమోదించే అధికారం ఒక్క సెనేట్‌కు మాత్రమేఉన్నది ఈనియామక శాఖలలో సుప్రీంకోర్టు జడ్జీలు, ఫెడరల్ కోర్టు జడ్జీలు, రాయబారులు ప్రభుత్వ ఏజెన్సీల అధిపతులు వంటివి కలవు. ఇతర దేశాలతో ప్రెసిడెంటు ప్రతిపాదించిన సంధులను ఆమోదించటానికి గాని, నిరాకరించటానికి గాని సెనేట్‌కు మాత్రమే అధికారం ఉన్నది ఒక సభ ఆమోదించి తన ఆమోదం నిమిత్తం పంపిన ఏశాసనానికైనా అనుకూలంగా గాని, వ్యతిరేకంగాగాని వోటు చేయగల హక్కు ఉభయసభలకూ ఉన్నది అయితే రెండు సభలూ ఆమోదిస్తేనే గాని ఏ శాసనమూ చట్టం కాజాలదు

న్యాయపాలనశాఖలో సుప్రీంకోర్టు ప్రధానంగా ఫెడరల్ కోర్టులు ఉంటవి అమెరికా రాజ్యాంగానికి, లేదా శాసనాలకు వ్యాఖ్యానంచెప్పటం అవసరమయ్యే అన్ని విషయాలు ఈ కోర్టులకు వర్తిస్తవి జాతీయ ప్రభుత్వం ఒక పక్షంగాఉండే ఏ వివాదమైనా వీటి జూరిస్‌డిక్షన్‌లోకి వస్తుంది రెండు లేక ఇంకా ఎక్కువ రాష్ట్రాల మధ్య వివాదమైనా రెండు వేరు వేరు రాష్ట్రాల పౌరుల మధ్య తగాయిదా అయినా ఈ కోర్టులకే రావాలి.

ఫెడరల్ కోర్టు జడ్జీ ఉద్యోగంశాశ్వతమైనది ప్రతిభాదులనభ నెరవేరే వరకు జడ్జీ మీద నమ్మకం చెడు నడవడికను రుజువు పరిచే విధి నేరారోపణలుచేస్తే సెనేట్ ఆ నేరాలకు గురైనవారినివిచారించిన మీదట అట్టివారిని ఉద్యోగంనుంచితీసివేయవచ్చును

సుప్రీంకోర్టులో ఒక ప్రధానన్యాయమూర్తి మరి మంది అసోసియేట్ జడ్జీలు ఉంటారు కిందిఫెడరల్ ట్రిబ్యునల్సు అపీలుకోర్టుల జిల్లా కోర్టులకు సర్క్యూట్ కోర్టులుగా ఉంటవి

న్యాయాధికారం ఫెడరల్ జూరిస్‌డిక్షన్‌కి పరిధి దాటాలంటే ఎక్కువ వంతును మొదట జిల్లాకోర్టు విచారించాలి పార్టీలకు ఈ కోర్టుతీర్పు సృప్తి కలిగించకపోతే అపీలు చేసుకోవచ్చును కొన్ని సందర్భాలలో ఈ అపీలు సరాసరి సుప్రీంకోర్టుకే తీసుకు పోవచ్చును మిగతా అన్ని విషయాలలో సూపర్యూట్ కోర్టుకే చేసుకోవాలి

ప్రభుత్వ నిధులు

ఫెడరల్, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు స్త్రీ పురుష బాలలతోసహా ప్రతి ఒకరికీ పెట్టే ఖర్చు ఏడాదికి 760 డాలర్లు ఉంటుందని అంచనా.

ప్రభుత్వ వ్యయానికై వసూలుచేసే ఆదాయంలో సూరింట 96 వంతులకు కొంటెపైగా పన్నులద్వారా వస్తుంటది. వ్యక్తుల జూరిమీద వ్యాపార సంస్థల లాభాలమీద, స్థిరాస్తుల మీద, బహుమానాల మీద, విక్రయాల మీద కార్లు తోళ్లు నగలు, కాస్మెటిక్ వస్తువులు (కైస్‌పౌడరు స్నో క్రైమ్‌లు) కొన్ని సరుకులమీద పన్నులు ఉంటవి మిగతా 5 శాతం ఆదాయం వివిధ ఇతర వనరుల్ద్వారా వస్తుంది అన్ని పన్నుల వసూళ్ళలో దాదాపు నాల్గింట మూడు వంతులు ఫెడరల్ ప్రభుత్వానికి పోతవి మిగతా ఆదాయం రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలకు రెండుతుంది

ఫెడరల్ ప్రభుత్వాదాయంలో సగంపరకు, వ్యక్తులు చెల్లించే రాబడి పన్నులవల వస్తుంది వ్యాపార సంస్థల (కార్పొరేషన్లు) పన్నుల మూలంగా మొత్తంలో నాల్గవ వంతు ఆదాయం వస్తుంది మిగతారి ఎక్సయిజు కస్టమ్సు తదితర పన్నులద్వారా వస్తుంది రాబడి పన్ను అంతకాపారీగా ఉంటుంది సగటు ఆదాయం వచ్చేవారు దాదాపు 20 శాతం ఫెడరల్ ప్రభుత్వానికి చెల్లిస్తారు కాగా ఎక్కువ ఆదాయం వచ్చేవారు 91 శాతం దాకా కూడా పన్ను చెల్లిస్తారు. చాలా రాష్ట్రాలు కూడా రాబడిపన్ను విధిస్తుంటవి.

1955 నుంచి ఫెడరల్ ప్రభుత్వాదాయంలో మూడింట రెండువంతుల దాకా రక్షణ వ్యయం ఇతర దేశాలకు చేసే సైనిక సహాయంకూడా ఇందులో చేరిఉన్నది. మిగతా మూడో భాగం మాజీ సైనికుల సహాయ సంస్థ, వ్యవసాయ పంటల ధరల స్థిరీకరణ, భూమి జలాధారాల అభివృద్ధి, ప్రజారోగ్యం సేమ కార్యక్రమాలు, విద్య, ప్రజారోగ్యాభివృద్ధివంటి కార్యక్రమాలకు వినియోగపడుతుంది

దేశరక్షణ, ఆర్థిక పునరుద్ధరణలకు అయే అసాధారణ వ్యయానికి కాండ్ల అమ్మకంతదితరమార్గాలలోప్రజలనుండి అప్పుచేయడం వ్యాపారాదాయం చేకూర్చుటం జరుగుతుంది 1912 లో అమెరికా జాతీయఋణం తలకు 13 డాలర్లు కొన్నున్నది 1922 నాటికి ఈ ఋణం తలకు 209 డాలర్లదాకా పెరిగింది. అది ఈ నాడు తలకు 1584 డాలర్లు రెండవ ప్రపంచ యుద్ధకాలంలోనూ, అతరువాతనూ స్వేచ్ఛాప్రపంచ రక్షణకేమి ఇతర దేశాలకు సహాయం ఇవ్వటానికేమి అయినఖర్చుల వల్ల ఈ పెరుగుదల జరిగింది

పెరిటరీలు, అధీనదేశాలు

51 రాష్ట్రాలూ, కొలంబియా జిల్లా ఇంకా కొన్ని ప్రాంతాల మీద కూడా అమెరికా ప్రభుత్వాధికారం ఉన్నది.

పెర్టోరికో తనంతట తను కాపాలాని అమెరికాతో అనుబంధం పెట్టుకొన్నది. పెర్టోరికో ప్రజలకు అమెరికన్ పౌరసత్వం ఉన్నది. కారిబియన్ సముద్రంలోఉన్న ఈదీవిజనాభా 30,00000 మంది దాని గవర్నరును, శాసనసభను ప్రజలు ఎన్నుకొంటారు.

పెనామా కాలువకు ఇరువైపుల 5 మైళ్ళ పొడవునఉన్న ప్రదేశాన్ని కెనాల్ జోన్ అంటారు పెనామా రిపబ్లిక్‌తో జరిగిన ఒడంబడిక ప్రకారం ఈ జోన్ అమెరికా ప్రభుత్వాధికారం క్రింద ఉన్నది ఈ జోన్ విస్తీర్ణం 648 చదరపుమైళ్లు, జనాభా 58 000 దీనికి గవర్నరును అమెరికా ప్రెసిడెంట్ నియమిస్తారు

కారిబియన్ సముద్రంలోని వర్జిన్ యిలాదీవులను అమెరికా 1917 లో డెన్మార్కు నుంచి కొన్నది. ఇవి 50 చిన్నచిన్న దీవులు. 132 చదరపుమైళ్ళ విస్తీర్ణం. జనాభా 28,000 దీనికి గవర్నరును కూడా ప్రెసిడెంట్ నియమిస్తారు సెనేటును ప్రజలు ఎన్నుకొంటారు

అనేకపసిఫిక్ దీవులుకూడా అమెరికా ప్రభుత్వాధికారం క్రిందఉన్నవి వీటిలో గ్వామ్‌దీవి పెద్దది విస్తీర్ణం 206 చదరపు మైళ్లు జనాభా 60 000 దీనికొక ఎన్నికైన కాంగ్రెస్ ఉన్నది. అమెరికా అంతరంగికశాఖ పరిపాలన క్రింద ఉంటుంది అమెరికన్ సామోవా కూడా అంతరంగికశాఖ పాలన క్రింద ఉన్నది పేక్ మిడ్వేదీవులను అమెరికా నౌకాదళం పాలనక్రింద ఉన్నది కారోలైన్ దీవులు, మరియానా మార్షల్ దీవులు సమితి ధర్మ కర్తృత్వంక్రింద అమెరికా నౌకాదళం పాలిస్తున్నది అమెరికా అధీనదేశంగాఉన్న ఫిలిప్పీన్సుకి 1946లో పూర్తి స్వాతంత్ర్యం సిద్ధించింది

విదేశాంగ విధానం

అమెరికా విదేశాంగ విధానాన్ని జాతీయ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు నిర్ణయిస్తారు ఈ విధానాన్ని రూపొందించటంలో ప్రెసిడెంట్ ముఖ్యభూమిక నిర్వహిస్తారు అయనకు ఈ విషయంలో మంత్రివర్గంలో ముఖ్యుడైన విదేశాంగ మంత్రి (సెక్రటరీ ఆఫ్ స్టేట్) సహాయకుడుగా ఉంటాడు కేమన్ సె